**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది. 14-06-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/72- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో లే అవుట్‌లు, కట్టడములు, ఆక్రమణలు మొదలయిన వాటిపై లైసెన్స్ లేక అనుమతి నిమిత్తము షెడ్యూలులో చూపిన విధముగా 2005వ సంవత్సరము నుండి అమలులో వున్న ఫీజులను పెంచుటకు ఆమోదించుచూ వరుస నెం.2, 27లను తదుపరి సమావేశమునందు వుంచవలసినదిగా కౌన్సిల్ వారు నెం.66, ది.4-6-2011న తీర్మానము ఆమోదించియున్నారు.

సదరు ప్రతిపాదనలోని వరుస నెం. 2, 27 అంశములను ఈ క్రింది విధముగా చూపడమైనది:-

| వరుస నెం. | సెక్షన్ H.M.C. యాక్ట్ 1955 / నిబంధనలు | కేటగిరి | **V.M.C.లో ప్రస్తుతం అమలులో వున్న రేట్లు రూ.** | G.V.M.C. రేట్లు రూ. | H.M.C. రేట్లు | **V.M.C. ప్రతిపాదిత రేట్లు రూ.** | యూనిట్ | కనీసము చెల్లించవలసినది రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| 2 | 388 మరియు లేఅవుట్లు రూల్స్ 1965 | ఓపెన్ స్పేస్ కంట్రిబ్యూషన్ చార్జీలు - అనధికార లేఅవుట్లు / సబ్ డివిజన్ కాస్ట్ ఆఫ్ 10శాతం ప్లాట్ ఏరియా మొత్తములో | **10% ప్లాటు ఏరియాలో మొత్తములో** | -- | 14% ప్లాటు ఏరియాలో, మొత్తములో | **14% ప్లాటు ఏరియాలో మొత్తములో** | ప్లాట్ ఏరియా | -- |
| 27 | | బెటర్‌మెంట్ చార్జీలు | | | | | | |
| | | ఎ) వ్యక్తిగత గృహాలు, కమర్షియల్ మరియు ఇతర నిర్మాణాలు | **100** | ఎ) వ్యక్తిగత భవనములు - 200/- | ఎ) నివాస గృహాలు / ప్రేయర్ హాలు - 100/- | వ్యక్తిగత గృహాలు రూ.125/- గ్రూపు హౌసులు రూ.200/- కమర్షియల్, ఇండస్ట్రియల్ రూ.500/- | 1 చ.మీ | |
| | | బి) కనీస సదుపాయాలులేని ఏరియాలో | **350** | బి) గ్రూపు హౌస్‌లు / బహుళ అంతస్తులు - 200/- | బి) గ్రూపు హౌస్‌లు /హై రైజ్ బిల్డింగ్స్ - 150/- | | 1 చ.మీ | |
| | | | | సి) కమర్షియల్ - 250/- | సి)కమర్షియల్/ ఇనిస్టిట్యూషన్స్ / ఇండస్ట్రియల్ / ఇతర భవనములు (హై రైజ్ కానివి) - 175/- | | 1 చ.మీ | |
| | | | | | డి)కమర్షియల్/ ఇనిస్టిట్యూషన్స్ / ఇండస్ట్రియల్ / ఇతర భవనములు (హై రైజ్ ) - 225/- | | 1 చ.మీ | |

సదరు మార్పు చేయబడిన రేట్లు వెంటనే అమలు చేయుటకు హైదరాబాద్ కార్పోరేషన్ చట్టము 622 (2) ననుసరించి కార్పోరేషన్ వారి ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందుంచగా ది.4-6-2011న పై

రెండు అంశములను తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు. కావున పై 2 మరియు 27వ అంశములను కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి1-6833 / 2000)

2/73- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 26 మరియు 28 డివిజన్‌ల నందు గల R.T.C. వర్క్‌షాపు రోడ్ నందు UGD లైన్లు వేయుట వలన రోడ్డు పూర్తిగా పాడైనది. కావున ఈ రోడ్డును పటిష్టపరచి పూర్తి స్థాయిలో బి.టి. రోడ్డుగా NH-9 నుండి రామానగర్ వరకు వేయుటకు రూ.63,80,000/-లతో అంచనా తయారు చేయబడినది. సదరు బి.టి. రోడ్డు ఏర్పాటు పనిని కార్పోరేషను సాధారణ నిధులతో చేపట్టుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. సదరు ఖర్చు మొత్తమును తారు రోడ్ల నిర్వహణ కొరకు 2011-12 సంవత్సరపు బడ్జెట్ నందు చూపిన రూ.1200.00 లక్షల నుండి ఖర్చు చేయవచ్చును.

| | |
|---|---|
| ఎ) 2011-12 సంవత్సరపు బడ్జెట్ నందు తారు రోడ్ల నిర్వహణ కొరకు పొందుపరిచిన అంచనా. | రూ.1200.00 లక్షలు |
| బి) ప్రస్తుత పనితో కలిపి ఇప్పటి వరకు చేపట్టిన పనుల విలువ. | రూ. 94.06 లక్షలు |
| **ఇంకను మిగులు మొత్తము** | **రూ.1105.94 లక్షలు** |

పై ప్రతిపాదనను కౌన్సిలు వారి ఆమోదము కొరకు ఉంచగా కౌన్సిల్ తీర్మానము నెం.70, తేది.4.6.2011 నందు సదరు పని JNNURM స్కీము నందు కవరైనదీ, లేనిదీ తెలియజేయుచూ తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించినారు.

కావున పై తీర్మానము ననుసరించి తెలియచేయునది ఏమనగా సదరు రోడ్డు నందు యు.జి.డి. ట్రంకు లైను పని పూర్తి అయిన తదుపరి ప్రజల సౌకర్యార్థము యు.జి.డి. ట్రంకు లైను వేసిన భాగమునకు (Trench width) మాత్రమే స్టోన్ డస్టు, G.S.B., W.M.M. లతో JNNURM రోడ్ల రెస్టోరేషన్ (36.25 Crs.) ప్రాజెక్టు నిధుల నుండి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి పూర్తి చేయడమైనది. ఈ తాత్కాలిక మరమ్మత్తుల అంచనా నందు B.T. రోడ్డు వేయుటకు ప్రొవిజన్ చూపలేదు.

ప్రస్తుతము సదరు ఈ రోడ్డు నందు యు.జి.డి. పని పూర్తి అయినందున మరియు తాత్కాలిక మరమ్మత్తులతో పటిష్టమై తారు రోడ్డు వేయుటకు అనుకూలముగా యున్నది. కావున తారు రోడ్డు వేయుటకు అంచనాలు తయారు చేయబడినది. ప్రతిపాదించబడిన అంచనా యొక్క నిధులు JNNURM రోడ్ల రెస్టోరేషన్ (36.25 Crs.) ప్రాజెక్టు నందు పూర్తి అయిపోయినందువలన కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి చేపట్టుటకు ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.E6-118566/2011)

3/74- 1) ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం.104, ఫైనాన్స్ (పే కమీషన్-1) డిపార్టుమెంటు తేది.30-05-2011లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు కరువు భత్యము 2011 సంవత్సరము నందు 24.824% నుండి 29.96% వరకు పెంచుతూ ది.01-01-2011 నుండి 30-04-2011 వరకు ప్రావిడెంటు పండు ఖాతాలో జమ చేయుటకున్నూ మరియు 01-05-2011 నుండి జీతముతోపాటు చెల్లించుటకు సంబంధించిన జి.ఓను రికార్డు చేయుటకున్నూ మరియు అమలు పరచుటకున్నూ

2) అలాగే, ప్రభుత్వము వారు పెన్షనర్ల కరువు భృతి 2011వ సంవత్సరములో 107.158% నుండి 116.974% వరకు పెంచి అమలుపరచుటకు జారీచేసిన జి.ఓ.యం.యస్.నెం.106, ఫైనాన్స్ (పెన్షను-1) డిపార్టుమెంటు తేది.04-06-2011ను రికార్డు చేయుటకున్నూ మరియు అమలు పరచుటకున్నూ మరియూ

3) ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.96, ఫైనాన్సు (పే కమీషను-II) డిపార్టుమెంటు ది.20-05-2011 నందు ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు ఆటోమేటిక్ ఎడ్వాన్సుమెంటు స్కీము ద్వారా ఒకే కేడరులో 6 సంవత్సరముల సర్వీసు చేసిన వారికి స్పెషల్ గ్రేడు పోస్టు స్కేలు యిచ్చుటకు, అలాగే ఒకే కేడరులో 12 సంవత్సరముల సర్వీసు చేసిన వారికి స్పెషల్ ప్రమోషను పోస్టు స్కేలు 1 - ఎ / స్పెషల్ అడ్హాక్ ప్రమోషను పోస్టు స్కేలు 1-A, యిచ్చుటకు, ఒకే కేడరులో 18 సంవత్సరముల సర్వీసు చేసిన వారికి స్పెషల్ ప్రమోషను స్కేలు 1-B / స్పెషల్ అడ్హాక్ ప్రమోషను పోస్టు స్కేలు 1-B యిచ్చుట, మరియు ఒకే కేడరులో 24 సంవత్సరముల సర్వీసు చేసిన వారికి స్పెషల్ ప్రమోషను పోస్టు స్కేలు 2 / స్పెషల్ అడ్హాక్ ప్రమోషను పోస్టు స్కేలు 2ను విజయవాడ నగరపాలక సంస్థ యందు పనిచేయుచున్న ఉద్యోగులకు అమలు చేయటకుగాను సంబంధించిన జి.ఓను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.C1-111204/2010)

4/75- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంటు (జి2) డిపార్టుమెంట్ వారు ది.07-03-2011న జి.ఓ.ఆర్.టి. నెం.333లో మునిసిపాలిటీలు మరియు మునిసిపల్ కార్పోరేషన్లలో కాంట్రాక్టు పద్దతి / అవుట్ సోర్సింగ్ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర పనుల కొరకు నియమించబడిన వారికి చెల్లించబడుతున్న కనిష్ఠ నెలసరి వేతనములను రూ.6,700/-లకు పెంచుతూ వెంటనే అమలులోనికి వచ్చే విధముగా ఉత్తర్వులను జారీ చేసియున్నారు.

మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆర్.ఓ.సి. నెం.1994 / 2007. యం.3 - 1, తేది: 07-03-2011న జారీ చేయబడిన సర్క్యులర్ నందు సదరు ప్రభుత్వ ఉత్తర్వులలో జారీ చేసిన కనిష్ఠ నెలసరి వేతన పెంపుదల చేసిన రూ.6,700/-లను మరియు సదరు కనిష్ఠ వేతనముపై ఇ.యస్.ఐ., మరియు ఇ.పి.ఎఫ్., సౌకర్యము కూడా వర్తించే విధముగా ప్రస్తుతము అవుట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ పద్దతిపై శానిటేషన్ మరియు పార్కులు, స్ట్రీట్ లైటింగ్ మొదలగు విభాగములలో పనిచేయుచున్న వారికి వెంటనే అమలు చేయవలసినదిగా తెలియజేసియున్నారు.

కావున, సదరు ప్రభుత్వ ఉత్తర్వుల సమాచారమును రికార్డు చేయుట కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచబడిన ప్రియాంబులును చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.15-40765 / 2003)

సెక్రటరీ ఇన్ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది. 04-07-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/76- శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ (వెస్ట్) శాసన సభ్యులు వారు గొల్లపూడి నుండి కనకదుర్గమ్మ వారి గుడి వరకు గల జాతీయ రహదారి నెం.9ను ఆనుకొని వున్న ప్రాంతము, హౌసింగ్ బోర్డు కాలనీ, విధ్యాధరపురం, రామరాజ్యనగర్ వగైరా ప్రాంతముల శాంతి భద్రతల సమస్యలను ప్రస్తుతము రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ వారు చూచుచున్నారనియు, ఈ ప్రాంతములలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువనియు అంతే కాకుండా రోడ్డు ప్రమాదములు కూడా చాల ఎక్కువనియు, దసరా, మహాశివరాత్రి మరియు పుష్కరముల సందర్భముగా ట్రాఫిక్ నియంత్రించుట చాలా కష్టముగా ఉన్నదనియు కనుక భవానీపురంలో ఈ ప్రాంతముల సమస్యలను పరిష్కరించుటకు వీలుగా ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రజలు ప్రజా ప్రతినిధులు ఎప్పటి నుండో కోరుచున్నారనియు, కావున జాతీయ రహదారి నెం.9ని ఆనుకొనియున్న నగరపాలక సంస్థ లారీ స్టాండునందు 700 చ.గజముల స్థలము పోలీస్ స్టేషన్ నిమిత్తం కేటాయించవలసినదిగా కోరిన అంశము కౌన్సిల్ వారి ముందుంచగా, ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ సి.ఆర్. నెం.115 తేది.17.4.2010 నందు తీర్మానము చేసియున్నారు.

అందుపై, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన లారీస్టాండ్ నందు మునిసిపల్ రిజర్వాయర్ (ELSR)కు పడమర వైపున 563.76 చ.గజముల స్థలము, జాతీయ రహదారి-9కు ఆనుకొని పోలీస్ స్టేషన్‌కు అనుకూలము ఉన్నదనియు, సదరు స్థలము పోలీస్ శాఖకు కేటాయించవలెనన్న కౌన్సిల్ వారి అనుమతితో ప్రభుత్వము వారికి ప్రతిపాధనలు పంపవలసియున్నదనియూ ఆఫీస్ రిమార్కులునందు తెలిపియున్నారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన లారీ స్టాండ్ నందు 563.76 చ.గజముల స్థలము పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయు నిమిత్తము మార్కెట్ విలువ ప్రకారము పోలీస్ శాఖ వారికి కేటాయించుటకు మరియు ప్రతిపాదనలు ప్రభుత్వం వారికి పంపు విషయమై కౌన్సిల్ వారి ఆమోదం కోరడమైనది. (ఆర్.సి.జి1-123368/10)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. 05-07-2011

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.14-06-2011న మరియు ది.04-07-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

### ది.14-06-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/72 - వరుస నెం.2ను 10% ప్లాటు ఏరియాలో మొత్తములో, వరుస నెం.27ను యధావిధిగా ఆమోదించడమైనది.

2/73 - ఆమోదించడమైనది.

3/74 - రికార్డు చేయడమైనది.

4/75 - రికార్డు చేయుచూ అమలు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

### ది.04-07-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానము

1/76 - Approved.

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు//